## ప్రజా పాలన విజయోత్సవ సభను
# జయప్రదం చేయాలి


నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి


**నర్సంపేట ఆర్సి,నవంబర్ 17(తరంగాలు):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా 19వ తేదీ వరంగల్లో నిర్వహిస్తున్న విజయోత్సవ సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని నర్సంపేట ఎమ్మెల్యేదొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సన్నాహక సమావేశం నిర్వహించారు . తెలంగాణ ప్రజా పాలన సభకు కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గోనేలా పార్టీ నాయకులకు ముఖ్య కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ఈనెల 19న వరంగల్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రజాపాలన సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నారని ఆ సభకు పదివేల మంది కార్యకర్తలు,నాయకులు నర్సంపేట నియోజకవర్గం నుండి తరలి వచ్చి ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. ఆరు మండలాలతో పాటు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సభకు హాజరుకావాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## చెన్నారావుపేట ఎస్సై వివాహ వేడుకలకు హాజరైన
### చెన్నారావుపేట సీఐ చంద్రమోహన్



**చెన్నారావుపేట, నవంబర్ 17(తరంగాలు):**చెన్నరావుపేట ఎస్ ఐ రాజేష్ రెడ్డి-సృజన ల వివాహం ఎర్రగట్టు గుట్టలోని బాలాజీ గార్డెన్స్ లో ఆదివారం జరిగింది.వివాహవేడుకకు నెక్కొండ సీఐ చంద్రమోహన్ హాజరై నూతన వదువరులను ఆశీర్వదించారు. వీరితో పాటు చెన్నరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ నాయక్, ఉప్పరపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు వట్టె తిరుపతి రెడ్డి,కోనాపురం గ్రామ ఉపసర్పంచ్ ఆవుల రాములు , వట్టె. శ్రీనివాస్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు

## ఎస్సై రాజేష్ రెడ్డి వివాహానికి హాజరైన
# ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**చెన్నారావుపే,నవంబర్ 17(తరంగాలు):**
హనుమకొండ ఎర్రగట్టు బాలాజీ గార్డెన్ లో జరిగిన చెన్నారావుపేట మండల పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ గా విధులు నిర్వహిస్తున్న రాజేష్ రెడ్డి-సృజన రెడ్డి వివాహ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు



## అయ్యప్ప స్వామి దేవాలయ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న
# ఎమ్మెల్యే లు జేబీఆర్,బిఎల్ఆర్




**అడవిదేవులపల్లి,నవంబర్ 17(తరంగాలు):** ఆంధ్రప్రదేశ్ పల్నాడు జిల్లా రెంటచింతల మండలం గోలి గ్రామంలో 108 అడుగుల అయ్యప్ప స్వామి విగ్రహం, దేవాలయ నిర్మాణాన్ని గోలి గ్రామానికి చెందిన త్రిపుర కృష్ణారావు అయ్యప్ప భక్తుడు గోలి గ్రామంలో అయ్యప్ప దేవాలయానికి భూమి పూజ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పల్నాడు జిల్లా మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి (జేబీఆర్ )నల్లగొండ జిల్లా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్) ముఖ్యఅతిథిగా హాజరై ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం మహత్తరకార్యాన్ని తలపెట్టిన త్రిపుర కృష్ణారావుకు దేవాలయ నిర్మాణం పూర్తయ్యే వరకు తమ వంతు



సహాయ సహకారాలు అందిస్తామని, అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో ఈ మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, అడవిదేవులపల్లి మండల కాంగ్రెస్ నాయకులు బండి నాగేశ్వరరావు,అయ్యప్ప భక్తులు, బిఎల్ఆర్ బ్రదర్స్ ఉన్నారు.

# మోటర్ల దొంగలు అరెస్ట్

**పాలేరు ఆర్సీ,నవంబర్ 17(తరంగాలు):** కూసుమంచి,నేలకొండపల్లి గ్రామాలలో మోటార్ దొంగతనాలు చేస్తున్న వ్యక్తులను పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు.వారి వద్ద నుండి 20 కిలోల కాపరు వైరు, రూ. 70వేల తో పాటు మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నారు.కేసుకు సంభించిన వివరాలు వెల్లడించిన సిఐ సంజీవ. కూసుమంచి శివారులో గల క్రషర్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా మోటర్ సైకిల్ మీద వస్తున్న ఇద్దరు వ్యక్తులు లచ్చు,శంకర్ లను ఆపి పరిశీలించగా వారి వద్ద 20 కేజీల కాపరు వైరు ఉంది.ఎక్కడి నుండి తీసుకువస్తున్నారు అని ప్రశ్నించగా ఆ వైరు పాలేరు శివారులో దొంగతనం చేసినట్లు ఇరువురు ఒప్పుకున్నారు.ఇంతకు ముందు కూడా మోటార్లు దొంగతనం చేసామని తెలిపారు.వారు మోటర్ లోని కాపర్ వైర్లను తీసి నాయకనగూడెం కి చెందిన నాగేశ్వరావుకి అమ్ముతారని తెలిపారు.ముగ్గురు కలిసి పథకం ప్రకారం మోటార్ దొంగతనాలు చేస్తున్నారని, నాగేశ్వరావు అట్టి నేరం ఒప్పుకొని తను కాపర్ వైర్




హైదరాబాద్ లోని యాది అలియాస్ మహేష్ కు అమ్మగా వచ్చిన దొంగ సొమ్ము రూ. 70,000 రూపాయలను అతని వద్ద నుండి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.వీరు మొత్తం (28) విద్యుత్ మోటార్లు దొంగిలించి అందులోని కాపర్ వైరును వేరుచేసి ఒక్కొక్క మోటార్ కాపర్ వైరు స్క్రాప్ రూ.3వేలకు అమ్మినట్లు నిందితులు ఒప్పుకున్నారు. ఆ వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సి సంజీవ తెలిపారు.నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎస్ ఐ నాగరాజు, , కానిస్టేబుల్ శ్రీశైలం,గోపి, హెచ్ జి ఎస్ రాంబాబు, రమేష్ లను కూసుమంచి సీ ఐ సంజీవ అభినందించారు

## ప్రజా సమస్యలు పరిష్కరించడంలో
# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**చెన్నారావుపేట,నవంబర్ 17(తరంగాలు):** ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య అన్నారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) చెన్నారావుపేట,నెక్కొండ, పర్వతగిరి మండల ఏరియా మహాసభను కామ్రేడ్ మొగులోజు శారద,పరికి మధుకర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య హాజరై మాట్లాడుతూ దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి బడా కార్పొరేట్ శక్తులకు కొమ్ముగాసు ప్రభుత్వ ఆస్తులను అమ్మడం కోసం ప్రయత్నం చేస్తుందని ఆయన అన్నారు. దేశంలో విద్య, వైద్యం, ఉపాధి పైన దృష్టి పెట్టకుండా ప్రజలపై భారాలు మోపేవిధంగా,నిత్యవసర ధరలు విపరీతంగా పెంచుతుందని ఆయన అన్నారు.పెట్రోల్,డీజిల్,గ్యాస్ రేట్లు విపరీతంగా పెంచుతూ ఎన్నికలు వచ్చిన సందర్భంలో నామమతరంగా తగ్గించడంతో ప్రజలను మభ్యపెడుతూ పరిపాలన సాగిస్తుందని ఆయన అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్న ఇచ్చిన హామీలు అమలు




చేయడంలో విఫలమైందని ఆయన అన్నారు.రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసా,రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో విఫలమైందని ఆయన అన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ప్రజా పోరాటాలతోటే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని,ప్రజా పోరాటాలకు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈసంపల్లి బాబు,భూక్య సమ్మయ్య,కోరబోయిన కుమారస్వామి,మండల కార్యదర్శి నమిండ్ల స్వామి,బిల్లా భూపాల్ రెడ్డి, ఏనుగుతల నరేష్, మం,ఐలయ్య,బొడ్డు రవి, మాదాసి యాకూబ్,కుక్కల సదయ్య,జన్నురమేష్, కంకర నర్సమ్మ,మొగిలి జనార్ధన్ రెడ్డి, పెరుమాళ్ళ అమరేందర్ రెడ్డి, కుక్కల సతీష్,చింత కింది వెంకన్న,లింగాల మల్లయ్య, ఉంద్రాతి రాజు,చినురి యాకయ్య,కంకల అశోక్, కడిదల కట్టయ్య,మేకల రాజు, నమిండ్ల రవీందర్,కోరే చంద్రకళ,ఏ. మంజుల,కుక్కల రాజు,బోయిని రాజు,వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు

# ముమ్మరంగా కొనసాగుతున్న ఇంటింటి సర్వే.

**చెన్నారావుపేట,నవంబర్17(తరంగాలు):**చెన్నారావుపేట మండలంలోని ఎల్లయ్యద గూడెం గ్రామంలో ముమ్మరంగా కొనసాగుతున్న ఇంటింటి సర్వే కొనసాగుతు. ఈ సర్వేలో ప్రాథమిక పాఠశాల టీ.యాకయ్య ఉపాధ్యాయుడు కులగణన ఇంటింటి సర్వేలో ఎల్లాయగూడెం మాజీ ఎంపీటీసీ భాష బోయిన లక్ష్మి వెంకటేశ్వర్ల ఇంటి వద్ద కులగణన సర్వేలో కావాల్సిన వివరాలు తెలుసుకొని పొందపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓరుగంటి



వీరన్న,భాష బోయిన ఎల్లమ్మ, భాష బోయిన జనార్ధన్ శైలజ, ఓరుగంటి భాగ్య,తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన

## బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి

## డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



**చెన్నారావుపేట,నవంబర్17(తరంగాలు):** చెన్నారావుపేట మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన మినుముల రాజు తల్లి మినుముల రామక్క ఇటీవల అకాల మరణం చెందింది. విషయం తెలుసుకున్న బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్రతాప్ రెడ్డి మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండల అధ్యక్షులు దుంకదువ్వ రంజిత్,నల్లబెల్లి మండల ప్రధాన కార్యదర్శి తడుక వినయ్,చెన్నారావుపేట మండల



నాయకులు బక్కతట్ల రవీందర్,మండల నాయకులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు

# బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి

**మిర్యాలగూడఆర్సీ, నవంబర్17(తరంగాలు):** మిర్యాలగూడ మండలం కొత్తపేట గ్రామానికి చెందిన గౌని యాదగిరి (59) నార్కెట్‌పల్లి-అద్దంకి రహదారిపై జరిగిన ప్రమాదంలో మృతి చెందారు. ఈ ఘటన 16-11-2024 రోజున చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, యాదగిరి తన గ్రామం నుండి మిర్యాలగూడకు టీఎస్05 ఎఫ్ యు1517 నంబర్ గల టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై ప్రయాణిస్తుండగా, మార్గమధ్యంలో కిష్టాపురం వద్ద మనీ శివ వాటర్ ప్లాంట్ సమీపంలో వాహనం అదుపుతప్పి నేలపై పడిపోయాడు. దీంతో అతని కుడి చెంపలు, ఎడమ మోకాలు గాయపడ్డాయి. అక్కడే ఉన్న వారు వెంటనే ప్రైవేట్ అంబులెన్స్ ద్వారా మిర్యాలగూడలోని వర్షిత ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ 17-11-2024 ఉదయం గం




3.09 నిమిషాలకు యాదగిరి తుదిశ్వాస విడిచారు. మృతుడికి భార్య, కుమారుడు గౌని జనార్ధన్, ఒక కుమార్తె ఉన్నారు. ఈ విషయంలో కుమారుడు గౌని జనార్ధన్ ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదంలో మృతి చెందిన యాదగిరి కుటుంబానికి ప్రభుత్వం నుంచి సహాయం అందించాలంటూ గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.